తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
24 అక్టోబర్ 2025
పేజీలు : 08

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

- మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 23, (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, వసతి, మూత్రశాలలు సరిపడా ఉండాలని, ఫ్లోరింగ్, రూఫ్, ఫర్నిచర్ తో కూడిన భోజనశాలల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిత్యం సందర్శిస్తూ ఆయా పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైసింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘట్కేసర్‌లో గోరక్షకుడిపై జరిగిన కాల్పుల ఘటనపై నిరసన

- జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం
- జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పణ

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 23(జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో గోరక్షకుడు సోను సింగ్ (ప్రశాంత్) గోమాత రక్షణలో ఉండగా అక్రమ గోవుల రవాణా అడ్డుకోవడంతో తుపాకీతో ఎంఐఎం గూండాలు కాల్పులకు పాల్పడిన ఘటనపై ములుగు బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనలో ప్రశాంత్ సింగ్ తీవ్రంగా గాయపడగా, ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనపై భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేశ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గోరక్షకుడిపై కాల్పులు జరిపిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, గోరక్షకుడికి ఉన్నత వైద్య సదుపాయాలు కల్పించాలని, రాష్ట్రంలో గోరక్షణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని బీజేపీ డిమాండ్ చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మిగతా 10లో..

## హాస్టల్స్ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

- యూనివర్సిటీ సమస్యలను పట్టించుకోవడం లేదు
- విసి చాంబర్ ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకుల ధర్నా




**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 23 (జనం సాక్షి) :**కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని యూనివర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు, గురువారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో వీసీ చాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు సమస్యల మీద నిలదీస్తే వారి యొక్క డిపార్ట్మెంట్ ఏమిటని విద్యార్థులను బెదిరిస్తూ వారి ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు అన్నారు దసరా పండుగ పేరు మీద ఐదు రోజులు సెలవులు ప్రకటించి యూనివర్సిటీ హాస్టల్స్ కు నెల రోజుల దాకా సెలవులు పొడగించి విద్యార్థుల ను చదువు కోకుండా చేస్తున్నారన్నారు. గ్రూప్స్ చదువుకునే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జశ్వంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలోని న్యూ పిజి బాయ్స్ హాస్టల్స్ అలాగే జగ్జీవన్ హాస్టల్స్ లో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు కొంతమంది యూనివర్సిటీలో కులం పేరుతోటి చెలమణి అవుతున్నారన్నారు విద్యార్థి సంఘాలను కించపరుస్తూ విద్యార్థుల పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ యూనివర్సిటీ అధికారులు రాజ్యమేలుతున్నారు అన్నారు. అనంతరం వీసీతో విద్యార్థుల సమస్యలను పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ జేడీలను సస్పెండ్ చేయాలన్నారు విసి విచారణ జరిపి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు రణదీప్ రాహుల్ సూరజ్ నాగరాజ్ రాజేష్ సునీల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రగతిని పరిశీలించిన కలెక్టర్



**చిట్యాల, అక్టోబర్ 23( జనం సాక్షి )** గురువారం రోజు మండల కేంద్రంలోనిముచినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రగతిని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ . అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని దశలవారిగా నిధులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. పనులు ఎందుకు జరగట్లేదు అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పండుగకు వెళ్లారని తెలుపగా మేస్త్రిలను పిలిపించాలని గృహ నిర్మాణశాఖ అధికారులకు సూచించారు. మంచిగా ఇల్లు కట్టుకుంటున్నారని చివరి దశలో ఉందని మిగిలిన పనులను కూడా సత్వరం పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు. మొత్తం గ్రామంలో 45 ఇండ్లు మంజూరు కాగా 25 గ్రౌండింగ్ అయ్యాయని పెండింగ్ ఉన్న ఇండ్లు నిర్మాణం చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి మహిళా సంఘాలు ద్వారా రుణాలు, తదితర అంశాలపై గృహ నిర్మాణశాఖ, డిఆర్డిఓ, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పీడీ లోకిలాల్, తహసిల్దార్ హిమాంబాషా, ఎంపీడీవో జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు




పరకాల, అక్టోబర్ 23 (జనంసాక్షి): పరకాల పట్టణంలో గురువారం రోజున నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రహరీ గోడను మున్సిపల్ కమిషనర్ కే.సుష్మ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక పాత సీఎంఎస్ గోదాం ఏరియాలో కాంపౌండ్ గోడ నిర్మించిన విషయంపై అందిన ఫిర్యాదుల మేరకు, నిర్మాణం చేపట్టిన వ్యక్తికి నోటీసులు అందజేశామని, అతను గడువులోగా స్పందించినందున కూల్చి వేత చేపట్టామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్లను ఆక్రమించుకొని ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, నిబంధనలు అతిక్రమిస్తే మున్సిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రతి ఆదివారం నిర్వహించే పశువులు, గొర్లు, మేకల సంత స్థలం తాత్కాలికంగా మార్పు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆది వారం మున్సిపల్ పరిధిలో నిర్వహించే సంత స్థలంలో మహా రుద్ర యాగ మహోత్సవం నవంబర్ 3 తేదీన జరుగుతున్నందున ఈనెల 25, నవంబర్ 2న నిర్వహించే పశువుల సంత స్థలాన్ని దామర చెరువు సమీపంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

**డా. శ్రీకాంత్**



మంగపేట అక్టోబర్ 23 (జనంసాక్షి): మండలంలోని అన్ని గ్రామాల్లో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్నటువంటి పశువుల గాలికుంటు నివారణ టీకాల ఉచిత వైద్య శిబిరాన్ని రైతులు తమ పాడి పశువులకు తప్పనిసరిగా వేయించాలి అని మండల పశువైద్యాధికారి భూక్య శ్రీకాంత్ తెలిపారు. గురువారం తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలోగల అబ్బాయిగూడెం గ్రామంలో సుమారు 165 ఆవులు, 45 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను వేయడం జరిగినట్లు మండల పశువైద్యాధికారి డా. భూ క్య శ్రీకాంత్, తిమ్మంపేట జూనియర్ వెటర్ని అధికారి రజితలు తెలిపారు. కార్యక్రమంలో వెటర్ని సిబ్బంది ఈక ఈశ్వరమ్మ, రాధాకృష్ణ, ప్రైవేటు వ్యాక్సినేటర్ కొండగొర్ల శ్రీను, రైతులు కొమరం నరసింహస్వామి పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**బీజేపీ రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు**

ఆత్మకూరు, అక్టోబర్ 23 (జనంసాక్షి): పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన దళిత మోర్చా నాయకులు కోడెపాక రాజు తల్లి కోడెపాక నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందజేసి డా: కాళీప్రసాద్ రావు.సిద్దోజు శ్రీధర్ తల్లి సిద్దోజు రామక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఈర్సండ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి జక్కుల మహేందర్, బత్తిని వీరస్వామి, నకినబోయిన రమేష్, మాదిరెడ్డి సురేందర్, కొమ్ముల ప్రవీణ్, కుక్కముడి రవీందర్, నామాన్ని ఐలయ్య, ఆవుల సాంబయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దహన సంస్కారాల కోసం ఇబ్బంది పడుతున్న కార్మికులు

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి**




భూపాలపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి): జిల్లా కేంద్రంలో రామప్ప,1000 క్వార్టర్స్, మాధవరావు పల్లి, బీసీ కాలనీలో స్మశాన వాటికలు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురుజపల్లి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా సహకార దర్శి మాట్లాడుతూ.. స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్న అంశాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ ,సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గతంలోనే వివరించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అట్లాగే సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి కి స్మశాన వాటికల విషయాన్ని అధికారులకు చెప్పడం జరిగిందని ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాల్లో సుమారు 20,000 మంది కార్మికుల నివాసం ఉంటున్నారని ఈ ప్రాంతానికి దహన సంస్కారాల కోసం స్మశాన వాటిక లేకపోవడం బాధాకర మన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో 500 మంది జనాభా ఉన్న గ్రామాల్లో సైతం స్మశాన వాటికలు ఉన్నాయని, 20వేల మంది నివసిస్తున్న ఈ ప్రాంతాల్లో స్మశాన వాటికలు లేక దహన సంస్కారాలకు కార్మికులు కష్టపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్, జిఎం లు స్పందించి స్మశాన వాటికలు ఏర్పాటుచేసి కార్మికుల సమస్యను పరిష్కరించాలని సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నాయకులు గణేష్, పాల్గొన్నారు.

# నవయుగ కాలనీలో పెట్రోల్ దొంగల హల్చల్

- **బైకుల్లోంచి పెట్రోల్ అపహరణ**
- **పోలీసులు నిఘ పెంచాలని కోరుతున్న కాలనీవాసులు**



వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనంసాక్షి) : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట రోడ్ ల గల నవయుగ కాలనీలో పెట్రోల్ దొంగలు హల్చల్ చేస్తున్నారు.తాజాగా బుధవారం రాత్రి నవయుగ కాలనీలోని మెయిన్ రోడ్ లో గల పలు బైకుల నుంచి పెట్రోల్ అపహరించిన సంఘటన నిదర్శనంగా నిలుస్తుంది. రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 4గంటల మధ్యలో ఈ రకమైనటువంటి పెట్రోల్ దొంగతనం జరుగుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఇంటిముందు పార్కింగ్ చేసినటువంటి ద్విచక్ర వాహనాల నుండి పెట్రోల్ అపహరించే చిల్లర దొంగలు ఈ ప్రాంతంలో సంచరించడం వల్ల బైక్ యజమానులు ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. నవయుగ కాలనీ ప్రధాన రహదారి నుండి చెరువు కట్ట వరకు ఉన్నటువంటి పలు గృహాల ముందు నిలిపిన బైకుల నుండి గుర్తుతెలియని దొంగలు, దుండగులు పెట్రోల్ అపరించే పరిస్థితి నెలకొందని కాలనీ పెద్దలు ఆరోపిస్తున్నారు.గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసిన పరిస్థితి ఉందని అయినా కూడా చిల్లర దొంగల నుండి తమకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలకు సీసీ కెమెరాలు ఉంటే వాటిని కూడా ధ్వంసం చేసిన పరిస్థితి ఉందని దీంతో దొంగలను గుర్తించడానికి వీలు లేకుండా పోతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏరియా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిఘా పెంచాలని, పెట్రోలింగ్ నిర్వహించాలని సదరు దొంగలను గుర్తించి తగిన విధంగా శిక్షించాలని కాలనీవాసులు పోలీసులను కోరుతున్నారు.

**ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ**

## ఆధ్వర్యంలో ఐటిడిఏ ముట్టడి



గంగారం అక్టోబర్ 23 (జనంసాక్షి): గంగారం మండల కేంద్రంలో ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జేఏసీ చైర్మన్ పూణెం శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ మూడవ తారీఖున ఐటిడిఏ ముట్టడిని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ రమణల లక్ష్మయ్య, లీగల్ అడ్వైజర్ కల్తీ కుమారస్వామి, ఏటిఏ నాయకులు సువర్ణపాక పాపారావు, తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్ నాయకులు, బూర్కా యాదగిరి, వట్టం కన్నయ్య, ఈసం నాగేశ్వర రావు, దనసరి రాజేష్, సువర్ణపాక వెంకటరత్నం, పూణెం సందీప్, కల్తీ రమేష్, దారం సంబరాజు, జోగ రాహుల్, ఈసం శ్యామరావు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



పాలకుర్తి. అక్టోబర్ 23 (జనంసాక్షి): అభాగ్యుల కు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలం దిస్తుంది. మండల కేంద్రానికి చెందిన పెన్నాం యాదమ్మ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి. 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి. మృతుడి కుటుంబసభ్యులు. పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులలో క్షేమంగా గమ్యం చేరండి

**డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**



నర్సంపేట అక్టోబర్ 23 (జనంసాక్షి): ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండి క్షేమంగా గమ్యం చేరండి అని నర్సంపేట డిపో మేనేజర్ కే. ప్రసూనలక్ష్మీ గురువారం అన్నారు బస్టాండ్ లో ప్రతి బస్సు లోని కండక్టర్, డ్రైవర్ ప్రయాణికులకు స్వాగతం పలుకుతూ ధన్యవా దాలు తెలిపారు. బస్సుల్లో ప్రయాణికులందరు బస్సు ఎక్కిన తర్వాత కండక్టర్, డ్రైవర్ ప్రయాణి కుల ముందుకు వెళ్లి నమస్కార ములు నా పేరు సోమ మాధవ్, నేను ఈ బస్సు కండక్టర్ను, టీజీ ఎస్ఆర్టీసీ నర్సంపేట డిపో. మా డ్రైవర్ పేరు వేణు ఈ బస్సు నర్సంపేట నుంచి హన్మకొండ కి వెళ్తుంది. ఈ బస్సు వెళ్లడానికి దాదాపు గంట పది నిమి షాలు పడుతుంది. మిమ్మల్నిమీ గమ్యస్థానాలకు చేరవలసిన బాధ్యత మా ది. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభ్రప్రదమని అన్నారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణించినందుకు ధన్యవాద ములు తెలియపరిచారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

**మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



నెక్కొండ, అక్టోబర్ 23 (జనంసాక్షి): నెక్కొండ మండలం కేంద్రంలోని మెబు నాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదా వత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ మార్కె ట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ బాధావత్ రవి, మాజీ సర్పంచ్ హేమ్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను హరించటం సరైనది కాదు

- టియుడబ్ల్యూజె హెచ్143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 23 (జనంసాక్షి):** పత్రికా స్వేచ్ఛను హరించటం సరైన కాదని టియుడబ్ల్యూజె హెచ్143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య అన్నారు. వరంగల్ నమస్తే తెలంగాణ యూనిట్ ఆఫీస్ పైన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దాడి చేయటానికి ప్రయత్నం చేశారు. ఈ ఆఫీసు పై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ టియుడబ్ల్యూజె హెచ్ 143, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుట్టయ్య మాట్లాడుతూ సమాజంలోని జరుగుతున్న విషయాలను ఉన్నది ఉన్నట్లు పత్రికల ద్వారా రాస్తూ ప్రజలకు తెలియజేస్తున్న పత్రికలో యాజమాన్యాలపై దుండగులు దాడి చేయడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకమంది జర్నలిస్టుల పైన సైతం దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు ఆఫీసు పైన దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులను పైన కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, లక్ష్మణ్ ,రఘు, రామకృష్ణారెడ్డి, మురళి, అంబటి వెంకన్న, సీతారాం, అంబాల కుమార్ ,శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు గుగులోతు బీమా నాయక్ ,బోడ లక్ష్మణ్ నాయక్, దుడ్డేల రామ్మూర్తి టిఆర్ఎస్ పార్టీ నాయకులు జరిపోతుల వెంకన్న ,షేక్ ఖాదర్ బాబా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ



**చిట్యాల, అక్టోబర్ 23(జనంసాక్షి):** గురువారం రోజు చిట్యాల మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డును బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి జడ్పిటిసి పంపిణీ చేశారు అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజలలో అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ , మండల ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్, దొడ్డె శంకర్,లావుడ్యా రాజునాయక్, దారావత్ రాజునాయక్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



**పాలకుర్తి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ మందిరంలో మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న బీసీలను మోసం చేస్తూ 42% రిజర్వేషన్ ను కేటాయిస్తున్నట్లు శాసనసభలో బిల్లు ప్రవేశపెడితే. దానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలియజేసిందని. అయినప్పటికీని కావాలని హైకోర్టు లో కేసు వేయించి దానిని ఆపించిన వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లులో ఇతర మతస్తులను తొలగించినట్లయితే పార్లమెంటులో కూడా దీనిని ప్రవేశపెట్టడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వర్గానికి చెందినటువంటి మతస్థులను మాత్రమే అభివృద్ధి చేసే విధంగా తప్పుడు సర్వేలు చేయించిందని ఎద్దేవా చేశారు.

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 23 (జనంసాక్షి):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం చిరుతపల్లి గ్రామం లోషీ టీం ఆధ్వర్యంలోఅవగాహన సదస్సు చిరుతపల్లి -2ఆశ్రమ బాలికల పాఠశాల లో నిర్వహించారు. మహిళాలపై వేధింపులు, బాల్య వివాహాలు, డిజిటల్ అరెస్టు వంటి సమస్యలు జరిగితే వెంటనే 181, 100, కాల్ చేస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు ఓటిటి, వంటి వ్యక్తి గత వివరాలు చెప్పొద్దని చూచనలు చేశారు.సైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కి కాల్ చేస్తే, తిరిగి డబ్బులు పొందవచ్చునని అన్నారు.మహిళా, బాలికల రక్షణ కోసం ఏర్పాటైన చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే సెక్షన్ 354 ప్రకారం ఏడేళ్ళ వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. చిన్న పిల్లలను లైంగికంగా వేదిస్తే (పొక్సో )ప్రైవేన్షన్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో పోలీసులు మేరాజ్, సమూలాల్, బాలకృష్ణ, స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రోన్లతో మందుల పిచికారీ ప్రయోజనకరం



**బెల్లంపల్లి, అక్టోబర్ 23, (జనంసాక్షి):** డ్రోన్లతో మందుల పిచికారీ వల్ల ఎంతో ప్రయోజనకరం అని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన అన్నారు. గురువారం ఆమె బొప్పారం గ్రామంలో డ్రోన్ల వినియోగంపై రైతులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో పురుగు మందులు, ఎరువులు, విత్తనాలను పిచికారీ చేయడంలో డ్రోన్ల ఉపయోగం ఎంతగానో ఉందని అన్నారు. డ్రోన్లతో తెగుళ్లు, వ్యాధులు, కలుపు మొక్కలను గుర్తించడం, పొలాలను మ్యాపింగ్ చేయడం సులువుగా జరుగుతుందన్నారు. డ్రోన్ల వల్ల తక్కువ సమయంలో ఎక్కువ పని చేయడానికి, వ్యవసాయంలో ఖర్చులను తగ్గించడానికి సహాయపడుతాయని రైతులకు అవగాహనా కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ రాంచందర్, రైతులు కర్నకొండ రాజమౌళి, ఉప్పరి మల్లేష్ పాల్గొన్నారు.

## అండర్ 19 క్రికెట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**బెల్లంపల్లి, అక్టోబర్ 23, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో గురువారం మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 క్రికెట్ పోటీలకు మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. పోటీలకు ముఖ్య అతిదులుగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, టీజీఎస్డబ్ల్యూఆర్జేసీ కాసిపేట ప్రిన్సిపాల్ ఉటూరి సంతోష్, కెరియర్ గ్రూప్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు రాజేష్ పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సహించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. క్రీడల వల్ల ఎంతో భవిష్యత్తు ఉందని, క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈపోటీల్లో ఎంపికైన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనేలా కష్టపడాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఎంపిక పోటీలకు 100 మంది పాల్గొనగా 30 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో డీఐఈఓ అంజయ్య, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి డి బాబురావు, మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ అల్లం వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ ఎం రాజేష్, కోచ్ జాడి శేఖర్, గౌతమ్, వ్యాయామ ఉపాధ్యాయులు సుదీప్, ప్రతాప్, శ్రీనివాస్, వామన్, హరీష్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత

కాంగ్రెస్ పార్టీ ల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

**గూడూరు,అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఇటీవల గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెంద్రుగూడెం గ్రామానికి చెందిన తవ్వల పాపయ్య అనారోగ్యంతో మృతి చెందాగా గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపి, మనోధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందజేశారు.ఈసందర్బంగా కొమ్మాలు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,ఎవరు అధైర్య పడవద్దని,ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటూ,నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని వారికీ భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో బీరం శ్రీపాల్ రెడ్డి,చంటి స్వామి,శివరాత్రి సంపత్,ఎండీ రసూల్,సూర శ్రీను,పొన్నం వెంకన్న,ఓర్సు రాజేందర్,టౌన్ అధ్యక్షులు వల్లపు నాగరాజు, ,కాంతచారి, పాల్గొన్నారు.



## సైబర్ నేరస్తులను గుర్తిస్తున్న పోలీసులు..!

- బెంగళూరు పోలీసులు నేరస్తుని గుర్తించినట్లు సమాచారం
- నేరస్తుడు అనంతపురం జిల్లా వాసిగా ప్రచారం

**వరంగల్ ఈస్ట్,అక్టోబర్ 23 (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని వరంగల్ ఆర్టిఏ లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జైపాల్ రెడ్డి ఇటీవల సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి రూపాయలు 10 లక్షల 20వేలు సమర్పించిన సంఘటనలో నేరస్తులను గుర్తించడంలో భాగంగా పోలీసులు పురోగతిని సాధిస్తున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాకు చెందిన సదరు సైబర్ నేరగాడు బెంగళూరులో ఉంటూ ఈ తతంగం అంత నడివి స్తున్నట్లు తెలిసింది.కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఉన్నటువం టి నేరస్తుడు ఎంవిఐ జైపాల్ రెడ్డిని ట్రాప్ చేసి డబ్బులను కర్ణాట కలోని ఓ ఏటీఎం సెంటర్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్ అకౌంట్ లోకి డబ్బులు జమ అయ్యేవిధంగా చేసిన వ్యక్తిని పోలీసులు గుర్తించి నట్లు సమాచారం. కర్ణాటకలోని బస్వా నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చికస్వామి ఈ కేసులో పూర్తిగా విచారణ చేయడంతో పాటు నేరస్తులను గుర్తించడంలో సీరియస్ గా తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈ సైబర్ నేరంలో భాగంగా ఇంకా ఎంతమంది ఇందులో నేరస్తులుగా ఉన్నారు కూడా పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. ఒకటి రెండు రోజుల్లో నేరస్తులను పట్టుకునే అవకాశం ఉన్నట్లు సంబంధిత ఆర్టిఏ అధికారుల ద్వారా తెలుస్తుంది. అంతేకాకుండా లోకల్‌గా ఉన్న వ్యక్తుల తోటి సదరు సైబర్ నేరగాళ్లకు ఏమైనా సంబంధాలు ఉన్నా యా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్




గణపురం, అక్టోబర్ 23 (జనం సాక్షి): గణపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించిన ఎస్సై రేఖ అశోక్. ఎస్ఐ మాట్లాడుతూ ఇందులో ప్రధానంగా పిటిషన్ మేనేజ్మెంట్ గురించి ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ డైల్ 100 , డ్రగ్స్ నిర్మూలన సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లో ఉన్న సెట్ ఏ విధంగా పనిచేస్తుందో అనేది విద్యార్థిని విద్యార్థులకు ప్రాక్టికల్ గా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు జరగనున్న బీసీ ధర్నా లో బీసీ లందరూ పాల్గొనాలి బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్



భూపాలపల్లి, అక్టోబర్ 23 (జనం సాక్షి):బీసీల రిజర్వేషన్ కోసం 24నా జరగనున్న ఛలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ ఆజాద్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం మహేందర్ ప్రైవేట్ వేదిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అక్టోబర్ 24 వ తేదీన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, విశారదన్ మహారాజ్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీసీ సంఘాలు, కుల సంఘాలు బీసీ కులస్తులు గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత 75 సంవత్సరాలుగా బీసీ ప్రజానీకం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఎందుకు నష్టపోతున్నాం ఎలా నష్టపోతున్నాం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి తెలుసుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటివరకు నష్టపోయింది చాలు ఇకనుంచి అయిన వారి పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణ, రమేష్, భిక్షపతి, సలీం ,లక్ష్మణ్ కుమార్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హైదరాబాదులో జరిగే బీసీల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి నేరెళ్ల రామకృష్ణ గౌడ్

టేకుమట్ల అక్టోబర్ 23 జనంసాక్షిజయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 24న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి హైదరాబాదులో జరగబోయే ధర్నా కార్యక్రమం గురించి బీసీ జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుటకు శాసనసభ మాజీ స్పీకర్ మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి జస్టిస్ ఈశ్వరయ్య రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ బాలరాజు గౌడ్ అన్ని బీసీ సంఘాల మద్దతుతో ఇందిరా పార్కు వద్ద హైదరాబాదులో నిర్వహిస్తున్న భారీ ధర్నా కార్యక్రమానికి బీసీ లందరూ ఐక్యంగా పాల్గొని ధర్నాని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో భవిష్యత్తు ప్రణాళిక మహా పోరాటాన్ని ప్రకటించనున్నందున బిసి, ఎస్సీ ఎస్టీ లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టేకుమట్ల ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకినపల్లి శ్యామ్ , వర్తక సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం, ముదిరాజ్ మండల నాయకులు ఎలవేణి రాజేందర్ ,పద్మశాలి మండల అధ్యక్షుడు మాచర్ల మహేందర్, నాయిని బ్రహ్మ మండలం అధ్యక్షుడు మేడిపల్లి నరేష్ ,విశ్వకర్మ నాయకులు అకోజు దేవేందర్ నాయకులు,పద్మశాలి మండల నాయకులు బండిరాజేంద్రప్రసాద్, మైనారిటీ మండల నాయకులు ఎండి కాజా, యాదవ సంఘం నాయకులు రాజయ్య,రజక సంఘం ఉపాధ్యక్షుడు నిమ్మల స్వామి, మండల నాయకులు వారాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్రిక కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటు

### దాడి చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలి

### అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుంది



చిట్యాల, అక్టోబర్ 23( జనం సాక్షి): మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యా మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తున్న పత్రికలు వరంగల్ జిల్లాలోని మడికొండ లోనమస్తే తెలంగాణ పత్రికకార్యాలాయం పై,విలేకరులపై దాడి చేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో ప్రజలకు తేలువనటువంటి సంఘటనలు. సమస్యలను చీకటి కోణంలో అంతర్గతంగా జరుగుతున్న వాటిని వెలికి తీసి వార్తా రూపంలో ప్రజలకు ప్రభుత్వానికి తెలియపరుస్తున్నటువంటి పత్రిక రంగంపై దాడి చేయడం అత్యంత దారుణం బాధాకరం. ఈ సంఘటనకు పాల్పడి దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. . ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని తెలియజేయుచున్నాము. వార్తాపత్రికలు పౌరులలో వస్తున్న స్పందనను పరిశీలించి వెలికి తీసిన అంశాలను, వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు మహిళా సంఘాల అభిప్రాయాలను సకల జనుల కు తెలియపరిచే ఒక ఆయుధం లాంటివని తెలిపారు. వ్యవస్థలు, సంస్థల యజమాన్యాలు రాజకీయ పార్టీల నాయకుల తప్పులు వార్తాపత్రికలలో వస్తే మరోసారి తప్పు చేయకుండా నీతి నిజాయితీగా ఉండాలి కానీ బెదిరింపులకు గురి చేస్తూ పత్రిక విలేకరులపై కార్యాలయం పై దాడి చేయడం దారుణం అని అన్నారు . దేశ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై పత్రిక కార్యాలయాలపై గతంలో జరిగిన నిందితులను కఠినంగా శిక్షించకపోవడం వలన దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## బీసీ ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నరేష్, అర్జున్



మంగపేట అక్టోబర్ 23 (జనంసాక్షి)బిసి వర్గాల ఐక్యత కోసం రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే దృఢ సంకల్పంతోనే ఆ దిశగా అందరూ కలిసి బిసి ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావాలని మన హక్కులు మనం కాపాడుకోవాలనే ఉద్యమస్ఫూర్తితో బిసి జాతీయ నాయకుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు గురువారం మండల బీసీ నాయకుల ఆధ్వర్యంలో బీసీ ఐక్యవేదిక ఏర్పాటు చేసినట్లు సభాధ్యక్షులు నరేష్ తెలిపారు. అనంతరం మండలంలోని నర్సాపూర్ బోర్ గ్రామలోగల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో బీసీ ఐక్యవేదికను ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల బీసీ ఐక్యవేదిక కమిటీ అధ్యక్షుడిగా కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శిగా యగ్గడి అర్జున్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విధివిధానాలను ప్రకటిస్తామని నరేష్ తెలిపారు. కార్యక్రమంలో గాదె శ్రీనివాసాచారి, తాళ్లూరి మధుకర్, ఎంబటి నవీన్, లోడే కృష్ణ, చిలకమర్రి రాజేం దర్, పోకల శ్రీకా ంత్, గాజుల ఈశ్వర్, లిక్కి రమేష్, ఉజ్వల చారి, నూ తులకంటి రాజు, మునిగేలా నరేష్, నూతి వెంక టేశ్వ ర్లు, బండపెల్లి నర్స య్య, గుండు సరోజన, రాచకొం డ గణేష్, వీరవేణి రమేష్, కళల రాంబాబు, తోట తిరుపతి, సాంబులు, అన్నారపు శివయ్య, కర్రీ శ్రీనివాస్, నక్క యాకయ్య, చిప్ప నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో పరకాలకు గుర్తింపు తేవాలి ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల, అక్టోబర్ 23 (జనం సాక్షి):స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా 2025 లో భాగంగా 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి కబడ్డీ కోఖో క్రీడలకు ఎంపిక అయిన క్రీడాకారులకు గురువారం రోజున ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలమాన పరిస్థితులలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఇతర రంగాలలో కూడా రాణించాలని, రాష్ట్ర, దేశ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. పరకాల మండలానికి ఎక్కువ సంఖ్యలో అవార్డులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ పరకాల మండల కార్యదర్శి సంది కరిత, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి సాంబయ్య, నోడల్ అధికారి నామాని సాంబయ్య , ప్రధానోపాధ్యాయులు బాస్కర్ , పీడీలు శ్యాం , రజిత , వినయ్ , సుదీర్, రాజు , శ్రీకాంత్ ,సురేష్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, పీఈటీలు పాల్గొన్నారు.

## సోయాబీన్ వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్



నెరడిగొండ అక్టోబర్23(జనంసాక్షి):సోయాబీన్ పంట కొనుగోలును ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం రోజున విలేకరులతో మండల బీజేపీ అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ రైతులకు పంట చేతికి వచ్చి 20 రోజులుగడుస్తున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియనుప్రారంభం చకపోవ డంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రైతులు స్థానిక మార్కెట్ యార్డులలో పంటను ఆరబోసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొనుగోలు ఆలస్యం కావడంతో కొందరు రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే పంటను అమ్ముకుని నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు మరింత నష్ట పోకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే సోయాబీన్ కొనుగోలు కేంద్రా లను ప్రారంభించాలని ఆయన కోరారు .లేనిపక్షంలో రైతులతో కలిసిఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆసుపత్రి నిర్మాణం

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్



**కొత్తగూడ అక్టోబర్ 23 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో బిఆర్ఎస్ పార్టీ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కొత్తగూడ మండల కేంద్రానికి రెవెన్యూ భూమి అవసరమని గుర్తించి 15 ఎకరాల భూమిని రెవెన్యూకు సమాకూర్చి గత ప్రభుత్వంలో రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో జాయింట్ సర్వే చేయించి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఆ క్రమంలోనే ఎంపీడీవో కార్యాలయాన్ని కూడా నిర్మాణం చేసుకొని రెండోసారి అధికారం వచ్చాక ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన రైతు వేదిక కూడా మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసుకున్నాం. అప్పుడు రానీ ఫారెస్ట్ అభ్యంతరాలు ఇప్పుడు ఎలా వస్తున్నాయని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. గత పది సంవత్సరాలలో కొత్తగూడ మండలానికి 30 కోట్లతో ఏకలవ్య స్కూల్ మంజూరు చేసి తరగతులు ప్రారంభించి, ఏజెన్సీ ప్రాంతానికి వన్నె తెచ్చామని మండలానికి కోటి రూపాయలతో పోలీస్ స్టేషన్ నిర్మాణం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నూతన మండల గంగారం తో పాటు నూతన గ్రామ పంచాయతీలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేని ఆయన తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30 పడకల ఆసుపత్రి మంజూరుకు కృషి చేసి మండల ప్రజల కల నిజం చేసింది బిఆర్ఎస్ పార్టీయే అని అన్నారు.అనువైన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నీ అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలని డాక్టర్ మాలోతూ రవీందర్ మూడు ఎకరాల స్థలంలో నిర్మించాలని అడుగుతే అతనిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరికాదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆస్పత్రి కోసం ఫారెస్ట్ రెవెన్యూ అధికారులతో పిలిపించి జాయింట్ సర్వే చేసి మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది.మూడెకరాల స్థలాన్ని బూచిక చూపెట్టి కాంగ్రెస్ నాయకులు కబ్జా చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. మండల ప్రజలకు అవసరపడే అంగడిని ఆసుపత్రికి కేటాయిస్తే భవిష్యత్తులో గ్రామపంచాయతీకి వచ్చే రెవెన్యూ ఆదాయం కోల్పోతుంది అని అన్నారు.గతంలో కేటాయించిన మూడెకరాల స్థలంలో ఆస్పత్రికి కేటాయిస్తే మండల ప్రజలకు అనుకూలంగా ఉంటుంది ఆయన తెలిపారు.గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేశామని, ఇంటింటికి నల్ల కలెక్షన్లు ఇచ్చామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చామని దాంతోపాటు రైతుబంధు కూడా ఇచ్చింది కేసీఆర్ అని కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.అభివృద్ధి చేశామో లేదో మండల ప్రజలకు తెలుసునని కాంగ్రెస్ నాయకులకు చెప్పాల్సిన అవసరం లేదని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి రామన్నగూడ సర్పంచ్ మాజీ బానోతు సుగుణ కిషన్ అజ్మీర రజిత రమేష్ నాయక్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య బానోతు రవీందర్ మాజీ పిఎసీఎస్ చైర్మన్ గూగులోతు వ రాములు నాయక్ అజ్మీర రాజన్న జిమ్మిడి వెంకటేశ్వర్లు లంకలపల్లి శ్రీను యాదవ్ దూది కట్ల శ్రీనివాస్ ఆవుల రమేష్ స్పష్టం ఎల్లయ్య చెన్నూరి దేవేందర్ బొల్లు శ్రీను మాలోతు వీరన్న సంగి శివ కల్తి వీరస్వామి బానోతు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాగన్ ఫ్రూట్‌తో అధిక లాభాలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 23, (జనంసాక్షి):** డ్రాగన్ ఫ్రూట్ ద్వారా అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన విస్తరణ అధికారి కుమార్ అన్నారు. గురువారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కొత్తూరు గ్రామంలో దుగుట మధునమ్మ అనే మహిళా రైతు ఎకరం స్థలంలో ఏర్పాటు చేసిన డ్రాగన్ ఫ్రూట్ తోటను సందర్శించారు. డ్రాగన్ ఫ్రూట్‌కు మన నేలలు అనుకూలంగా ఉన్నా యని, చీడ పీడల నివారణ చేపడితే అధిక దిగుబడులు సాధిం చవచ్చని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ కు మార్కెట్ విపరీత డిమాండ్ ఉందని, స్థానికంగా పండించడం వల్ల రైతులు అధిక లాభాలు సాధించవచ్చని వివరించారు.

## మన్నెగూడెంలో కపాస్ కిసాన్ పై అవగాహనా



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మన్నెగూడెం గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన రైతులకు కపాస్ కిసాన్ ఆప్ పై రైతులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కిసాన్ కపాస్ అప్ గూగుల్ ప్లే స్టోర్లో ఉందని అన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తమ యొక్క మొబైల్ లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి కపాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఫోన్ నెంబర్ ఎంట్రీ చేసి వచ్చిన ఓటీపీ తో లాగిన్ అవ్వడం వల్ల రిజిస్టర్డ్ ఫార్మర్ డీటెయిల్స్, స్లాట్ బుకింగ్ కనిపిస్తుందన్నారు. స్లాట్ బుకింగ్ అనే రెండవ ఆప్షన్ ను క్లిక్ చేసి రైతు స్లాట్ బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఈ స్లాట్ బుకింగ్ లో మార్కెట్ పేరు, మిల్లు పేరు, స్లాట్ బుకింగ్ తేదీ, సమయం రైతు ఎన్ని క్వింటాల పత్తి తీసుకోని వెళ్తాడో అన్నీ క్వింటాళ్ళు నమోదు చేసి స్లాట్ బుకింగ్ కన్ఫర్మ్ (ఒకే) చెయ్యాలన్నారు. అప్పుడు స్లాట్ బుక్ అయ్యినట్టు మెసేజ్ వస్తుందన్నారు. ఒకవేళ స్లాట్ బుకింగ్ తేదీ నాడు వెళ్లకపోతే 24 గంటల ముందు స్లాట్ క్యాన్సల్(రద్దు) చేసుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాంచందర్, రైతులు పాల్గొన్నారు.


## భూపాలపల్లి ఏరియా సింగరేణి డిపార్ట్మెంట్ క్రికెట్ పోటీలు ప్రారంభం

- ఏరియా జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా కృష్ణ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం లో 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా డిపార్మేంటల్ క్రికెట్ పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ... క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక దృడాత్వానికి పట్టుదలకి ,దారితీసే మంచి మార్గం. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా స్ఫూర్తితో ప్రయాణం సాగిస్తూ తమ శారీరక, మానసిక శక్తిని, పెంపొడిచుకోవాలన్నారు సందర్భంగా నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో క్రీడాకారులను ప్రోత్సహి స్తుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుండు,రాజు క్రీడల కార్యదర్శి పి.శ్రావణ్ కుమార్,క్రికెట్ కెప్టెన్ జి.నాగేశ్వర్ రావు,సీనియర్ క్రీడకారులుచింతల ప్రసాద్,కోటకొండ దేవేందర్,చిలుమల శ్రీనివాస్, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోతులను తరిమేందుకు గొరిల్లా వేషాధారణ...!



**చెన్నారావుపేట, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కోతులను తరిమెందుకు గొరిల్లా వేషాధారణ పరువురిని ఆకట్టుకుంది. మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ననుమాస కరుణాకర్ వినూత్నంగా ఆలోచించి రూ.2 వేలు వెచ్చించి కోతులను తరిమెందుకు గొరిల్లా వేషధారణతో ఉన్న సూటును కొనుగోలు చేసి తీసుకువచ్చి గ్రామపంచాయతీ కార్యదర్శి శంషోద్దీన్ కు అప్పగించాడు. ఆయన గురువారం గ్రామానికి చెందిన కొయ్యల భాస్కర్ అనే యువకుడికి తొడ గించి గ్రామంలోని వీధుల గుండా తిప్పాడు. దీంతో గొరిల్లా వేషధారణతో ఉన్న యు వకుడిని చూసి కోతులు భయపడి పరుగులు పెట్టాయి.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



**మల్హార్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన ఇప్ప రాజమౌళి – సుమలతల కూతురు పూజీత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ బుధవారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి మండల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై పూజీత మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి పూజీత చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు అధైర్య పడవద్దని ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ అడువాల మహేష్, నాయకులు అడువాల శ్రీనివాస్, అడువాల సురేష్, ఇప్ప సత్తయ్య, అజ్మీర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మందమర్రి పీ.ఎస్.లో ఓపెన్ హౌస్ నిర్వహణ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాలను పురస్కరించుకొని మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిల్టర్ బెడ్ ఏరియా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. చట్టాలను పాటించడం, ట్రాఫిక్ నియమాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, మహిళా రక్షణ, పోలీసు విభాగాల సేవలపై అవగాహన కల్పించారు. అలాగే సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ పరికరాలు, డయల్ 100 సేవల వినియోగంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మాజీద్ ఖాన్, మిలింద్ కుమార్, పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**చిట్యాల, అక్టోబర్ 23 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ,మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ మండలంలోని కొత్తపేట గ్రామంలో గురువారం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని తెలిపారు. వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని, ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిట్ట సురేష్ ,ఏరుకొండ రాజేందర్, దొడ్డే శంకర్ ,లావడ్య రాజ్ నాయక్, ధారావత్ రాజ్ నాయక్ ,తిరునాహరి వెంకటేశ్వర్లు, ఉమ్మనబోయిన శంకర్ ,పాకాల వీరారెడ్డి ,నల్ల దేవేందర్ రెడ్డి, తీగల రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన
### సిపి సన్ ప్రీత్ సింగ్



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రం లోని ఏసీపీ కార్యాలయా న్ని, స్థానిక పోలీస్ స్టేషన్ ను వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను, స్టేషన్ ఆవరణలోని పరిసరాలను, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి,కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో వెస్ట్ జోన్ డిసిపి రాజా మహేంద్ర నాయక్, స్టేషన్ ఘన్పూర్ ఏసీపీ భీమ్ శర్మ, సీఐ జి వేణు,ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్, పిట్ట రాజేష్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడచ్చు
### వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు.అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## మహీంద్ర సీడ్ పేరుతో నట్టేట ముంచారు



**పర్వతగిరి అక్టోబర్ 23 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్ర ంలో మహీంద్ర సీడ్ పేరుతో రైతులను నట్టేట ముంచారని బాధిత రైతులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. సుమారు 200 మంది రైతులకు సీడ్ పేరుతో మహీంద్ర కంపెనీ వారు విత్తనాలను విక్రయించారని,ఆ సీడ్ వరి పండించిన పంటను వారే కొనుగోలు చేశారని అన్నారు. కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా ఏడు నెలలుగా 200 మంది రైతులకు సంబంధించి రూ. 1.30 కోట్లకు గాను రూ.60 లక్షల వరకు చెల్లించారని, మిగతా రూ.70 లక్షలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గతంలో ఒకసారి వచ్చి రైతులకు సమయం పెట్టి ఆ సమయానికి కూడా డబ్బులు కట్టలేదని వాపోతున్నారు ఎస్సీ మహిళా రైతు మా డబ్బులు ఏమైనా అని అడగగా కులం పేరు పెట్టి దూషించారని సదరు మహిళా రైతు ఆరోపణ చేస్తున్నారు.ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రావుల రాజు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు స్పందించి సంబంధిత కంపెనీతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# హాస్టల్ వర్కర్ల సమ్మె తాత్కాలిక విరమణ : సీఐటీయు

**ఏటూరునాగారం, అక్టోబర్ 24 (జనంసాక్షి):** తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు పాత పద్ధతి లోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తామని గిరిజన సంక్షేమ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి దావూద్, రత్నం రాజేందర్ ప్రకటించారు. అనంతరం ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా కి మరియు డిడి డి జనార్ధన్ కి సమ్మె విరమించి తక్షణమే వీధుల్లో చేరుకున్నట్టు లెటర్లు అందజేశారు. గురువారం రోజున హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో గిరిజన సంక్షేమ మంత్రి అడ్డూరు లక్ష్మణ్ కుమార్ తో సిఐటియు, రాష్ట్ర జేఏసీ నాయకులతో నాయకులతో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నంబరు 64ను అమలు చేయకుండా నిలిపివేస్తామని పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు వెంటనే చెల్లిస్తామని ఇప్పటివరకు తగ్గించి ఇచ్చిన వేతనాలను వెంటనే మళ్ళీ వర్కర్ల అకౌంట్లోకి క్రెడిట్ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా టైం స్కేలు విషయం కూడా పరిశీలిస్తామని మూడు నెలల సమయం ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించిన జేఏసీ నాయకులు మరియు హాస్టల్ వర్కర్లు మంత్రిగారి హామీ మేరకు సమ్మె తత్కాలికంగా విరమిస్తామని తెలియజేయడం జరిగింది. ఆర్టిడిఎఫ్ కూడా మాట్లాడుతూ వర్కర్లకు గుర్తింపు కార్డులు అందజేస్తామని తెలియజేశారు.



గిరిజన శాఖ మంత్రి హామీ ప్రకారం వేతనాలు తగ్గకుండా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ హామీ పైన నిలబడకపోతే తిరిగి సమ్మె చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా చనిపోయిన వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులను కూడా వెంటనే జీతాలు చెల్లించాలని ఇటీవల కొత్తగా పెట్టుకున్న కార్మికులకు కూడా జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతోష, కమల, రాజు, జయమ్మ, నందన్, మాణిక్యం, సారక్క, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
# మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి, స్టేషన్ ఘనపూర్ పరిధిలోని ఫతేపూర్ , కృష్ణాజి గూడెం, దేశాయితండా ,సముద్రాల, రంగరాయ గూడెంలలో 2025-2026 వానకాలం (ఖరీఫ్ )వరి ధాన్యం కొనుగో లు కేంద్రాల ప్రారంభోత్సవానికి పిఏసిఎస్ చైర్మన్ దూది పాల నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతి థులుగా స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, చిల్పురు గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అందరూ తమ తమ గ్రామలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం వారు ఇచ్చు మద్దతు ధర గ్రేడ్ ఏ రకంనకు 2389,సాధారణ రకంనకు 2369 పొందగలని సూచించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు



చేస్తుందని, మధ్య దళారీల మాటలు నమ్మి ప్రైవేట్ కాంటాల వద్ద రైతులు మోసపోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ సరిత బాలరాజు ,మండల శాఖ అధ్యక్షుడు గడ్డమీద సురేష్ ,మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్ ,ఏఈవోలు, సంఘ డైరెక్టర్లు చింత ఎల్ల య్య, మారేపల్లి కిషన్ రెడ్డి, గుగులోత్ ఉమ్లా నాయక్, తోట ఆంజనేయులు,డైరెక్టర్ పేరాల సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్లు,దేవస్థానం డైరెక్టర్లు,సీఈవో మాగ్దూమ్అలీ, మతిన్ అలి ,రాజు, రాంప్రసాద్,సృజన , కార్తీక్,రంగ రాయి గూడెం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందే

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్

**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందేనని, 42 శాతం రిజర్వేషన్ ప్రకటించే వరకు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమి స్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ అన్నారు. గురువారం హైదరాబాదులో ని ఇందిరాపార్క్ వద్ద ఏర్పాటుచేసిన బీసీ మహా గర్జన సభకు వెళ్లకుండా మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ ను పోలీసులు గురువారం ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ మాట్లాడుతూ అరెస్టులతో బీసీల ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ ప్రకటిం చే వరకు ఉద్యమిస్తామని అన్నారు.




## 33వ డివిజన్లో ఘనంగా కొండా మురళి పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** బడుగు బల హీనుల ఆశా జ్యోతి, పేదల పెన్నిధి, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏకగ్రీవంగా ఎమ్మె ల్సీగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పుట్టినరోజును గురువారం 33వ డివిజన్లో కోడం శివకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరి గింది.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం పేద ప్రజలకు 200 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం శివకృష్ణ మాట్లాడు తూ కొండా మురళి ఆరోగ్యం, ఆనందంతో ఎల్లప్పుడూ ఉండాలని , ఆయ న చూపిస్తున్న నాయకత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని తెలపడం జరిగింది.అదేవిధంగా కొండా మురళి ని ఆదర్శంగా తీసుకుని 33వ డివి జన్లో చాలా మంది ప్రజలు ఉన్నందున వారికి కనీస అవసరమైన స్వచ్ఛ మైన త్రాగునీరు అందించేందుకు ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ను వచ్చే మూడు నెలల లోపు నెలకొల్పి డివిజన్ ప్రజలకి స్వచ్ఛమైన త్రాగునీరు అం దిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిట్ట నిశాంత్, కొమ్మరాజుల సందీప్, బొమ్మ గాని శ్రీనివాస్, బైరి ప్రతాప్, శేఖర్, రాఘవ రెడ్డి, సారంగపాణి, శ్యామ్, బన్నీ, నాగరాణి , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ఘనంగా ఓపెన్ హౌజ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అమరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై ఎస్పీ కిరణ్ ఖరే వివరించి మార్గదర్శనం చేశారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9ఎంఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ కిట్లు, స్పీడ్ లేజర్ గన్, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిరోధక పరికరాలు వంటి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ పై అవగాహన కార్యక్రమం

**ఏటూరునాగారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ఐక్యుఏసి , ఈడిసి విభాగాల ఆధ్వర్య ంలో గురువారం " గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ" అవగాహన కార్యక్రమం భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మాట్లాడుతూ ఉత్సాహంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ సంస్థ చేపడుతున్న వివిధ శిక్షణ కోసమై దరఖాస్తులు చేసుకొని శిక్షణ పొంది స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలన్నారు. అనంతరం ముఖ్య అతిథి తవుడు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ స్వయం ఉపాధి విషయాలపై అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ రంగంలో సైబర్ క్రైమ్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆర్డినేటర్ డాక్టర్ డి నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి భాస్కర్, రమేష్, భావన, భారతి, శేఖర్, శ్రీధర్, శ్రీకాంత్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల కు 30 వేల విరాళం అందజేసిన పూర్వ విద్యార్థులు



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల కోరిక మేరకు తాటికొండ పాఠశాలలో చదివిన 2000-2001 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల గేటు నిమిత్తం 30,116 రూపాయలు విరాళం అందజేశారు. స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యా భ్యాసం పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థుల 25 వసంతా లు పూర్తయిన సందర్భంగా ఈనెల5న ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా సుమారు వందమంది పూర్వ విద్యార్థులు తాము విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాల ఆవరణలో కలుసుకుని వారి గత స్మృతుల ను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. తాము చదువుకున్న పాఠశాలకు సుమారు ముప్పైవేల రూపా యలతో పాఠశాలకు నూతన ప్రధాన ద్వార గేట్ చేయిస్తామని హామీ ఇచ్చిన మేరకు గురువారం రోజున పూర్వ విద్యార్థులు నారబోయిన వెంకటరాజు, నూనె ముంతల నాగరాజు, పండుగ శ్రీనివాస్ (ఎస్ఐ), ఏదునూరి సంపత్, పారునంది రాజయ్య, వంగపల్ల అప్పలయ్యతో పాటు పూర్వ విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లి ప్రస్తుత ప్రధానో పాధ్యాయుడు పి వెంకటేశ్వర్లు కు 30,116 రూపాయ లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి 60 వేల ఆర్థిక సహాయం




**స్టేషన్ ఘన్ పూర్ అక్టోబర్ 23 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బెల్లపు శ్రీనివాస్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా మృతుడు శ్రీనివాస్ తో పాటు 1994-95 విద్యా సంవత్సరం పదో తరగతి చదువుకున్న కొత్తపల్లి, తాటికొండ, ఇష్టాజి గూడెం తోటి స్నేహితులు అందరుకలిసి తోటి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో తోటి స్నేహితులు పాల్గొని శ్రీనివాస్ చిత్రపటానికిపూలమాలవేసి నివాళులర్పించి, మృతుని కుటుంబానికి 60 వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందించారు. ముందు ముందు రోజుల్లో కూడా శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితులందరూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు రామచంద్ర చారి, ప్రతాప్ రెడ్డి, మల్లం భాస్కర్, మారపాక భాస్కర్,ఆంజనేయులు, తదితరు లు పాల్గొన్నారు.

## ప్రతి దాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

• చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు




**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూర్ మండలంలోని దేశాయి తండా, కృష్ణాజి గూడెం, ఫతేపూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలి. స్టేషన్ ఘనపూర్ ఆధ్వర్యంలో 2025-2026 వానకాలం (ఖరీఫ్)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా హాజరైన స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, చిల్పురు గుట్ట దేవస్థానంచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అందరూ తమతమ గ్రామ లలో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాలలోనే ధాన్యంవిక్రయించి ప్రభుత్వం ఇచ్చు మద్దతు ధర గ్రేడ్ ఏ రకం నకు 2389,సాధారణ రకం నకు 2369 పొందగలని సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ సరిత బాలరాజు ,మండల శాఖ అధ్యక్షుడు గడ్డమీద సురేష్ , మాజీ సర్పంచ్ బానోతు రూప్లా నాయక్, మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్, ఏఈవోలు, సంఘ డైరెక్టర్లు చింత ఎల్లయ్య, మారేపల్లి కిషన్ రెడ్డి, గుగులోత్ ఉమ్లా నాయక్ ,తోట ఆంజనే యులు,దేవస్థానం డైరెక్టర్ పేరాల సుధాకర్, సీఈవో మాగ్దూమ్ అలీ, మతిన్ అలి ,రాజు, రాంప్రసాద్ సృజన, సెంటర్ ఇంచార్జ్ లు రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన మద్యం టెండర్ల ధరఖాస్తులు

• 59 షాపులకు 1787 దరఖాస్తులు

• టాప్‌లో నిలిచిన మల్లంపల్లి, మొగుళ్లపల్లి షాపులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చివరి రోజైన గురువారం మద్యం టెండర్ల కు ధరఖాస్తులు పెరిగాయి. గత ఏడాది వచ్చిన ధరఖా స్తులతో పోలిస్తే ఈ ఏడాది ధరఖాస్తులు చాలా తగ్గిపోయాయి. ములుగు జిల్లా మల్లంపల్లి వైన్ షాపు(గౌడ్ రిజర్వేషన్)కు 77, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి షాపుకు 63 దరఖాస్తులు వచ్చి టాప్‌వన్ లో నిలిచాయి. జయశంకర్ భూపాల పల్లి, ములుగు జిల్లాలకు పరిధిలో మొత్తం 59 మద్యం షాపులు ఉండగా గురువారం రాత్రి 7గం టల వరకు మొత్తం 1787 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తు రూ.3 లక్షల చొప్పున డీడీలు తీసి భూపాలపల్లి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వ్యాపారులు ధరఖాస్తు చేసుకున్నారు. గతే డాది 59 మద్యం షాపులకు 2161 దరఖాస్తులు రాగా, ఈ ఏడాది దరఖాస్తులు పడిపోయాయి. ములుగు జిల్లాలోని 49,53,55 షాపులకు ఒక్కొక్క దరఖాస్తు మాత్రమే వచ్చాయి. మద్యం షాపులకు ఆబ్కారీ శాఖ సెప్టెంబర్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. మొ దటినుండి మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది . గత ప్రభుత్వ హయాంలో నిర్వ హించిన మద్యం టెండర్లకు 59 మద్యం షాపులకు మొత్తం 2161 దరఖాస్తులు వచ్చాయి. ఈ సారి రూ.3 లక్షలకు పెంచడం కారణంగా 1787 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. తొందర లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరగనుండగా, అయినా దరఖాస్తుల సంఖ్య పడిపోవడం గమనార్హం.

## కబ్జా భూమి కంచె నిర్మించిన అధికారులు



**బెల్లంపల్లి, అక్టోబర్ 23, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని క్రాస్ కట్ గని భూమి కబ్జా గురైన విషయంపై బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ ఆందోళనకు స్పందించిన సింగరేణి అధికారులు కబ్జాకు గురైన భూమి చుట్టు కంచె నిర్మించారు. పట్టణ పరిరక్షణ కమిటీ డిమాండ్ కు సానుకూలంగా స్పందించి గురువారం క్రాస్ కట్ గని భూమి మొత్తాన్ని సింగరేణి సంస్థ ఆధీనంలోకి తీసుకోవడం కమిటీ విజయం అని సభ్యులు తెలిపారు. ఇనుప పోల్స్, ఇనుప కంచె వేసి కబ్జాకు గురైన భూమిని కాపాడిన మందమర్రి జిఎంకు బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి విషయమై రేపు సింగరేణి జనరల్ మేనేజర్ ను కలిసి పట్టణంలో ఇప్పటివరకు జరిగిన సింగరేణి భూముల కబ్జా విషయంపై చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, జిల్లా సమితి సభ్యుడు కొంకుల రాజేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేష్, ఎంసిపిఐ యూ జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, టిడిపి ఉమ్మడి జిల్లా కార్యదర్శి అమానుల్లా ఖాన్, టిడిపి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల మచ్చయ్య పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ

**సారంగాపూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్,జానకీ షర్మిల ఆదేశాల మేరకు గురువారం సారంగాపూర్ జెడ్ పి హెచ్ స్ పాఠశాల నందు విద్యార్థి విద్యార్థినిలకు "మత్తు పదార్దాలు - ముప్పు" అంశం పైన వ్యాస రచన పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ పోలీస్ సిబ్బంది ప్రేమ్ సింగ్, మాధవ్, రమణ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు



**పరకాల, అక్టోబర్ 23 (జనంసాక్షి):** రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరి కరాలు సబ్సిడీపై అందజేస్తున్నట్లు పరకాల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ ఎస్ఎంఎఎంలో భాగంగా ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం, మిగతా రైతులకు 40 శాతం సబ్సి డీపై అందించనున్నట్లు తెలిపారు. పరకాల మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు 98, పవర్ స్ప్రేయర్లు 20, రోటవేటర్లు 5, ఎరువులు విత్తనాల డ్రిల్ 1, కల్టివేటర్ 7, పవర్ వీడర్ బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ 1, స్ట్రా డ్రిల్ 1 మంజూర అయ్యాయని తెలిపారు. కావలసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికా రులను, వ్యవసాయ అధికారిని సంప్రదించి అక్టోబర్ 31 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శాఖల నిర్మాణంలో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** జిల్లాలోని వివిధ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పనులన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు .గురువారం రాత్రి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో నిర్మాణంలో ఉన్న పనుల పురోగతిపై వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వివిధ మండలాల్లో నిర్మాణ ంలో ఉన్న పనులను గురించి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.చేపట్టిన పనులు,పనుల పురోగతి, పూర్తి చేయడానికి ఉన్న గడువు,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న పనుల ను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు అంతా పర్యవేక్షిస్తూ ఉండా లని సూచించారు.పనులన్నీ నిర్ణిత గడువులోగా, నాణ్యవంతంగా పూర్తి చేయా లని అన్నారు.ఈ సమావేశంలో సీపీఓ జీవరత్నం,వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులు సందీప్, గంగాధర్ గౌడ్, పాల్గొన్నారు.

## పిపిసి కేంద్రాల నిర్వహణపై సమీక్ష సమావేశం



**తొర్రూరు అక్టోబర్ 23 (జనంసాక్షి) :** తొర్రూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పిపిసి కేంద్రాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తహసీల్దార్ మాట్లాడుతూ ు ప్రతి రైతు వరి ధాన్యం కేంద్రానికి వచ్చిన తేదీని తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. తగినంత గన్నీ సంచులు ముందుగానే సిద్ధంగా ఉంచాలని, వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు, చెక్క పొదలు అన్ని పిపిసి కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, టెంట్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మద్దతు ధర వివరాలు రైతులకు స్పష్టంగా తెలియజేసేలా బోర్డులు ప్రదర్శించాలని, పిపిసి సెంటర్ ఇన్‌ఛార్జిలు తమ కేంద్రాలను వదిలి వెళ్లకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. తూకం వేసిన తరువాత ధాన్యం సంచుల రవాణా కోసం వాహన కాంట్రాక్టర్ ద్వారా తగినన్ని వాహనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. దొడ్డువడ్ల ధాన్యాన్ని, సన్న వడ్ల ధాన్యాన్ని, కొనుగోలు కేంద్రంలోని వేర్వేరుగా ఉంచేలా ఏర్పాట్లు చేయాలని, ప్రతి పిపిసి కేంద్రంలో తగినంత మంది కార్మికులు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి రామనర్సయ్య, ఎస్ఐ ఉపేందర్, సీఈఓ మురళి, డిటీ, ఆర్ఐ, జి.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు...

# అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు

- బీసీల హక్కులు సాధించేవరకు పోరాటం కొనసాగుతుంది
- జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్..

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై గవర్నర్ అలసత్వాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ముందస్తుగా దుగ్గొండి పోలీసులు బీసీ నాయకులను అరెస్టు చేశారు. గురువారం రోజున రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ జేఏసీ చైర్మన్ బండారు ప్రకాష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ లను దుగ్గొండి మండలంలోని వారి నివాసాల వద్ద ఉదయం ఆరు గంటలకు అరెస్టు చేసి దుగ్గొండి మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కడారి సురేష్ యాదవ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ నిర్వహించబోయే ప్రతి కార్యక్రమాలకు బీసీ లు చురుకుగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు తమ పోరాటాలు ఆపబోమని తెలిపారు. ముందు జరగబోయే కార్యక్రమాలకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు, బిసి జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీలు అందరూ ఐకమత్యంతో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 23 (జనంసాక్షి) :** నడికుడ మండలం కంటత్మకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ పరిశీలించారు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఆదేశాలు జారీ చేశారు అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో మధ్యాహ్న భోజనం చేసి భోజనం నిర్వహకులకు తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి శ్రీ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 23 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం వలన మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చునని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్ స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఈవీ శ్రీనివాస్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జానపద నృత్య పోటీలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభుని పేటలో ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉంగ్రాతి సుజన్ తేజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, 64 కలలలో నృత్యానికి చాలా ప్రాధాన్యత ఉందని అందులో జానపద నృత్యం గ్రామీణ ప్రజల గుండెచప్పులను ప్రతిధ్వనిస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, టీం స్పిరిట్ మరియు సాంస్కృతిక విలువలు పెరుగుతాయని అన్నారు. ఈ పోటీలలో కేజీబీవీ నెక్కొండ ప్రథమ స్థానము పొందగా కేజీబీవీ చెన్నారావుపేట ద్వితీయ స్థానంలో మరియు జడ్పిహెచ్ఎస్ రాయపర్తి తృతీయ స్థానంలో నిలిచాయి గెలుపొందిన విద్యార్థులకు మెమెంటు తోపాటుగా నగదు బహుమతిని అందజేయడం జరిగింది. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి జడ్జెస్ గా పరమేశ్వర్, చైతన్య నవ్యజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల తనిఖీ చేసిన సివిల్ జడ్జి సాయి శరత్

**ఆత్మకూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** గురువారం రోజు మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ జరిగింది.ఇందులో భాగంగా పరకాల జూనియర్ సివిల్ జడ్జి జి.సాయి శరత్ సందర్శించి పాఠశాలలోని రైస్ రూమ్, వంట సరుకులు, వంటగది, డైనింగ్ హాల్,క్లాస్ రూమ్స్, డార్మిటరి రూమ్ స్నానపు గదులను పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిత ను వివిధ రకాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ టీవీ లను పరిశీలించారు. విద్యార్థుల సంరక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. తనిఖీలో భాగంగా ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి,ఏటీపీ చంద్రకళ డి. డబ్ల్యూ కవితా రాణి పాల్గొన్నారు.త్వరలో మళ్ళీ పాఠశాలను సందర్శిస్తానన్నారు.



# కార్తీక వనభోజనాల విశిష్ఠత



**కాళేశ్వరం , అక్టోబర్ 25,( జనం సాక్షి)**వనము అంటే అనేక వృక్షముల సముదాయము. ముఖ్యంగా రావి, మఱ్ఱి, మారేడు, మద్ది, మోదుగ, జమ్మి, ఉసిరి, నేరేడు, మామిడి, వేప, పనస తదితర వృక్షాలతో తులసి, అరటి, జామ, కొబ్బరి, నిమ్మ మొక్కలతో రకరకాల పూల మొక్కలతో కూడివుండాలి. దాహము వేస్తే దప్పిక తీర్చడానికి ఓ సెలయేరు ఉండాలి. ఇవి ఉన్నచోట జింకలు, కుందేళ్ళు, నెమళ్ళు, చిలుకలు మొదలైన సాదు ప్రాణులు తప్పకుండా ఉంటాయి. దానినే మనము అంటారు. వనము అంటే నివసించడానికి అనువైన ప్రదేశము అన్నమాట. వనము దేవతా స్వరూపము. ఎందుకంటే పైన చెప్పిన వృక్షాలు, మొక్కలు దేవతలకూ, మహర్షులకూ ప్రతిరూపాలు. అట్టి వనాలను యేడాదికి ఒక్కసారైనా ప్రత్యేకించి కార్తీకమాసంలో దర్శించండి అని మన పూర్వులు నియమం పెట్టారు. అందుకు ఆధ్యాత్మిక, ఆరోగ్య, ఆనందకరమైన కారణాలు ఎన్నో ఉన్నాయి.కార్తీకమాసం నాటికి వానలు ముగిసి, వెన్నెల రాత్రులు ప్రారంభమౌతాయి. చలి అంతగా ముదరని సమశీతోష్ణ వాతావరణంతో మనసుకు ఆనందాన్ని., ఆహ్లాదాన్ని కలిగించే మాసం ఈ కార్తీకమాసం. ఆధ్యాత్మికపరంగా శివ,కేశవులకు ప్రీతికరమైనది ఈ కార్తీకమాసం. అందుచేత భక్తులు ఒకచోట చేరి, ఐకమత్యంతో ఆనందంగా గడపడానికి అవకాశం కల్పించే మాసం ఈ కార్తీకమాసం. వృక్షాలు, మొక్కలు, చెట్లు పచ్చగాచిగిర్చి,పరిశుద్ధమైన, ఆరోగ్యకరమైన ప్రాణవాయువును ప్రకృతిలో విహరింపజేసే మాసం ఈ కార్తీకమాసం. పుణ్యప్రదమైన ఈ కార్తీకమాసంలో వనవిహారం చేసిరండి అంటే ఎవరూ వెళ్ళరు. ఎందుకంటే.. ఆకలేస్తే అక్కడ వండి, వార్చి పెట్టేవారెవరు? అందుకే వనభోజనాలు ఏర్పాటు చేసారు మన పెద్దలు.

# రక్తదానంలో భీమదేవరపల్లి విలేకర్లు ఆదర్శం



**భీమదేవరపల్లి:అక్టోబర్ 23(జనం సాక్షి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముల్కనూర్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలయువకులు,భీమదేవరపల్లి మండలానికి చెందిన విలేకర్లు విశేషంగా పాల్గొని రక్తదానం చేశారు.సమాజానికి సేవ చేయడమే తమ బాధ్యతగా భావించిన విలేకర్లు రక్తదానం ద్వారా మరోసారి సేవా మనోభావాన్ని చాటారు.ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం మాకెప్పుడూ ముఖ్యమైన బాధ్యత అలాగే ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవడం మాకెంతో గౌరవంగా భావిస్తున్నాం అని విలేకర్లు తెలిపారు.రక్తదాత విలేకర్ల సేవా తపనను పోలీసులు అభినందించారు.ఈ సందర్భంగా ఖాజీపేట్ ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్,రాజు, దివ్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న జర్నలిస్టులు సమాజానికి ఆదర్శం ప్రజాసేవలో పోలీసులు విలేకర్లు ఒకే తాటిపై పనిచేస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు.రక్తదాన శిబిరంలో విలేకర్లు మేకల శ్యామ్, చరణ్,వెంకటేష్, పోలీస్ సిబ్బంది. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ చిట్యాల అనిల్, మండలంలోని వివిధ గ్రామాల యువకులు స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో ఉన్న పేద కుటుంబానికి చేయూతను అందించిన పీఆర్ ముదిరాజ్ సేవా సమితి



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 23 (జనంసాక్షి):**కష్టకాలంలో ఉన్న ముదిరాజ్ కులస్తులకు అండగా నిలిచి చేయితనందించాలని లక్ష్యంతో పిఆర్ ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో సహాయం అందించారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన ఎడ యశోద మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సేవాసమితి సభ్యులు బీదర్ కానీ గుర్తించి సహాయం అందించారు. కడు పేదరికంలో పుట్టి పాలేరు పనులు చేస్తు సాంబయ్య ఆర్థిక స్థితిగతుల అర్థం చేసుకొని అండగా నిలిచినారు.కౌన్సిలర్ పెసరు రాజన్నసహకారంతోలి మరియు ముదిరాజ్ కుల ప్రముఖులు దాతల సహకారంతో వారి కుటుంబానికి అండగా నిలిచారు దుగ్గొండి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్ పీఆర్ ముదిరాజ్ సేవా సమితి జిల్లా బాధ్యులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ డివిజన్ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు 50 కేజీల బియ్యం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగారపు రామకృష్ణ ముదిరాజ్, జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ముదిరాజ్ బిడ్డలు అన్ని విభాగాలలోఅభివృద్ధి అయి నిరుపేద జాతి బిడ్డలకు దానం చేసే స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలోపిఆర్ ముదిరాజ్ సేవాసమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్పులి సదానందం ముదిరాజ్,వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ డివిజన్ గౌరవ సలహాదారులు ముద్రబోయిన రమేష్, కీసరీ వెంకటేశ్వర్లు ముదిరాజ్ , ధోని చేరాలు ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్,దుగ్గొండి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్‌లి ముదిరాజ్ పెండ్యాల కమలహాసన్ ముదిరాజ్ పొన్నం .సారంగం, పెద్దమనుషులు ముద్రబోయిన నరసింహస్వామి , చొప్పరి భాస్కర్ ముదిరాజ్ లిమత్స్యశాఖ.డైరెక్టర్‌లి బోడిగె రవి ముదిరాజ్ముద్రబోయిన సదానందం, సాంబయ్య ముదిరాజ్ గాలిబ్ సంపత్, ముదిరాజ్ సేవా సమితి సేవకులులి దండు చిరంజీవి ముదిరాజ్ పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి యువత రక్తదానంలో ముందుండి ఆదర్శం



**భీమదేవరపల్లి:అక్టోబర్23(జనం సాక్షి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ముల్కనూర్ పోలీస్ ఆధ్వర్యంలో మడికొండ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ శ్రీ ప్రశాంత్ రెడ్డి పాల్గొని రక్తదాతలకు బ్లడ్ డొనేషన్ సర్టిఫికేట్లను అందజేశారు.సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భీమదేవరపల్లి మండల యువతను అధికారులు అభినందించారు.ఏసీపీ మాట్లాడుతూభీమదేవరపల్లి యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ చురుకుగా పాల్గొంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా ప్రేరణగా మారాలని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ఎస్సైలు ప్రవీణ్ కుమార్,రాజు దివ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ చిట్యాల అనిల్ వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు




**ఆత్మకూర్, అక్టోబర్ 23 (జనం సాక్షి):** గురువారం రోజు మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ టీమ్,డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్స్ ఎస్.భాస్కర్ విజయ్ కుమార్ చే విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఐక్యరాజ్య సమితి చే పొందు పరచబడిన బాలల హక్కులు అయిన జీవించే హక్కు,మాట్లాడే హక్కు,రక్షణ పొందే హక్కు ,పాల్గొనే హక్కులు రక్షణ చర్యలు, పోక్సో చట్టం,నిర్భయ చట్టం మొదలైనవి విద్యార్థులకు చక్కగా వివరించారు. బాలల అత్యవసర సమయంలో రక్షణ కోసం టోల్ ఫ్రీ నంబర్ 1098 కు కాల్ చేయవచ్చు అని సూచించారు.

# సమగ్ర సమాచారంతో ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## వివిధ విభాగ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 23(జనంసాక్షి):**నగరం లో సాస్కి( స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ) పథకం అమలుకు సమగ్ర సమాచారం తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.గురువారం కుడా కార్యాలయం లోని మినీ సమావేశమందిరం లో సాస్కి పథకం అమలులో భాగం గా కుడా ,బల్దియా లోని పట్టణ ప్రణాళిక ఇంజనీరింగ్ శానిటేషన్ తో పాటు పలు విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమీక్షించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సాస్కి పథకానికి సంబంధించిన అన్ని అంశాలను సమగ్రం గా అవగాహన చేసుకొని అన్ని అంశాలను క్రోడీకరించి వారం లోగా పూర్తి సమాచారం అందజేయాలని రూపకల్పన లో భాగం గా నగరం లో గల పురాతత్వ విధానాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని, పాదచారులు నడిచే మార్గాలను అభివృద్ధి చేయడం మౌలిక వసతులను కల్పించడం ప్రజల రక్షణ చర్యలు చేపట్టడం సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పార్కుల అభివృద్ధి, ఓపెన్ స్పేస్ లను అభివృద్ధి చేయడం స్పాంజ్ సిటీ ఏర్పాటు ఇందుకోసం అనువైన స్థలాన్ని గుర్తించడం సిటీ గ్రీన్ కార్యక్రమం లో నగరం లో గ్రీనరీ ఏర్పాటు కు చర్యలు చేపట్టడం పురాతన బావుల పునరుద్ధరణ తదితర అంశాల పట్ల దృష్టి సారించి నమోదు చేయాలని ఈ సందర్భం గా కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, డి ఈ లు రవికిరణ్, శివానంద్, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# మత ఉన్మాదులను అడ్డుకోలేక అరెస్టులా...? సిగ్గుచేటు..

● బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్.

నిర్మల్ బ్యూరో, అక్టోబర్23 (జనంసాక్షి) : గోరక్షకుడు ప్రశాంత్ పై కాల్పులు జరిగిన ఘటనకు నిరసనగా... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచందర్ రావు ఆధ్వర్యంలో శాంతి యుతంగా నిరసన తెలియజేస్తుంటే, మా నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్భాగ్యకర విధానాలకు నిదర్శనమని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మండి పడ్డారు. గురువారం నిర్మల్ జిల్లా కలెక్టర్ .అభిలాష అభినవ్ కి నిర్మల్ బీజేపీ నాయకులతో కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఓ వైపు ఆలయాలపై దాడులు పెరుగుతున్నా...మరోవైపు



ఉన్మాద మూకలు బహిరంగంగా తుపాకులతో కాల్పులు జరుపుతున్నా ఓ వర్గం ఓట్ల కోసం సిగ్గులేకుండా నిశ్శబ్దంగా ఉండటం హిందువులను అవమానించడమే అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గోరక్షకుడు ప్రశాంత్ పై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా గో హత్యలను చిత్తశుద్ధితో అడ్డుకోవాలి. లేకుంటే జరిగే పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా బాధ్యత వహించవలసి ఉంటుందనీ రితేష్ రాథోడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యాతలం చిన్నారెడ్డి, కరిపే విలాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్ర కాంత్, జిల్లా కార్యాలయ కార్యదర్శి రాచకొండ సాగర్,జిల్లా మీడియా కన్వీనర్ బుర్ర రమేష్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు మేడిసెమ్మే రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, ఆడెపు సుధాకర్,కమల్ నయన్,శ్రావణ్ రెడ్డి,నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ప్రధాన కార్యదర్శి విజయ్ గిల్లి,బీజేపీ నిర్మల్ నాయకులు జమాల్,జుట్టు దినేష్,తిరుమల చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో, అక్టోబర్23 (జనంసాక్షి) : కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్‌లో గోరక్షకుడిపై జరిగిన కాల్పుల ఘటనపై నిరసన

ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్యా జవహర్ లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమంతుల రవింద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షులు భర్తాపురం నరేష్, అల్లే శోభన్, రవి రెడ్డి, మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు, ఇమ్మడి రాకేశ్ యాదవ్, యాద సంపత్, సతీష్, వావిలాల జనార్ధన్, రెడ్డి శ్రీనివాస్, కాసర్ల సురేశ్, శ్రీహరి, శ్రీనివాస్, కళ్యాణ్, లాకావత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేకనే ఆరోపణలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య

కొత్తగూడ అక్టోబర్ 23 (జనంసాక్షి) : అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13.50 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవనాన్ని మంత్రి సీతక్క శంకుస్థాపనను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 30 పడకల ఆసుపత్రి భవనం కోసం మంత్రి సీతక్క అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ



సారయ్య,గంగారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు,కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్,బిట్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు,మండల అధికార ప్రతినిధి ఇరుప రాజేశ్వర్,మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్,గ్రామ పెద్దలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలకు ఎడ్యుకేషన్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన ఎస్ వెంకటాచారి



భూపాలపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి) : భూపాలపల్లి ఏరియా జి ఎం కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎడ్యుకేషనల్ సెక్రెటరీ ఎస్. వెంకటాచారి భూపాలపల్లి ఏరియా కు విచ్చేసిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఎడ్యుకేషనల్ సెక్రెటరీ కి శాలువ కప్పి మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ఎడ్యుకేషన్ సెక్రెటరీ వెంకటాచారి కృష్ణకాలనీలో గల సింగరేణి ఉన్నత పాఠశాల ను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో సంభాషించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ ఝాన్సీ రాణి మరియు బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న ఏఐటీయూసీ మహాసభ

ములుగు/వెంకటాపూర్, అక్టోబర్23 (జనంసాక్షి): వెంకటాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్యనాయకుల సమావేశం లో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేఖ విధానాలపై పోరాట రూపకల్పన చేయడానికిగాను ఈ నెల 26న వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఏఐటీయూసీ మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు కొక్కుల రాజేందర్,గాలి సమ్మయ్య,జనగాం శోభ, తోట సంపత్,సంగు పోషమ్మ,నార్లగిరి సరిత, జనగాం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపద

రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

పాలకుర్తి, అక్టోబర్ 23 (జనంసాక్షి) దేశ సంపద కార్పోరేట్ శక్తుల చేతుల్లో పోగావుతుందని. ఈ క్రమంలో రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు పోరాడాలని. సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు పాలకుర్తి మండల మహాసభ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లోమందిరంలో వై.ఉపేంద్ర అధ్యక్షత జరుగగా. విజేందర్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి పాలనలో కార్పొరేట్ సంస్థల ఆస్తులు భారీగా పెరిగాయని తెలిపారు. దేశంలో సంపద సృష్టించేది కార్మికులు అయితే ఆ సంపాదన పోగుచేసుకునేది అంబానీ అదాని అన్నారు. నవంబర్ 7న జనగామ





జిల్లా కేంద్రంలో సిఐటియు నాలుగో మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం రాష్ట్ర నాయకులు జోగు ప్రకాష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, మండల నాయకులు మాసంపల్లి నాగయ్య, మంద సంపత్, అంబటి సోమయ్య వెంకన్న, గంపల కుమార్, తోట రాజు, సుశీల, నిర్మల, రాము లక్ష్మి లతోపాటు వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గా రామగిరి రాజు



మహా ముత్తారం అక్టోబర్ 23 (జనం సాక్షి) : మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గురువారం మండల గౌరవ అధ్యక్షునిగా లింగమళ్ళ సదవలి రావ్, అధ్యక్షులుగా రామగిరి రాజు,ప్రధాన కార్యదర్శులుగా పులియాల సురేష్,లింగమల్ల శంకర్,భూతం మధుకర్, ఉపాధ్యక్షులుగా పంగ సురేష్ ఉయ్యాల రాజ్ కుమార్, శంకర్, కార్యదర్శిగా రేవేలి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి చాట్ల అంజిబాబు, కార్యనిర్వహణ కార్యదర్శిగా పొడెం దామోదర్,ప్రచార కార్యదర్శి గుండు ధర్మ కార్యదర్శిగా వేల్పుల రావణ్, కార్యవర్గ సభ్యులుగా నగేష్ తాళ్ల పెల్లి లక్ష్మణ్ మంతెన రాజబాబు పంగ సురేందర్ రామిల్ల సురేష్ రేణిగుంట్ల సంతోష్, పుట్టల పోచయ్య ముఖ్య సలహాదారుగా గంధం రాజేష్‌ని ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షులు రామగిరి రాజు తెలియజేశారు.

## 26న రైతు సదస్సు,మెగా హెల్త్ క్యాంపు

ఖానాపురం, అక్టోబర్ 23 (జనంసాక్షి): ఈనెల 26న హనుమకొండ హంటర్ రోడ్డులోని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలని మండల వెలమ బాధ్యులు తక్కళ్లపల్లి బాబురావు, పల్లెల్ల సోమేశ్వర్ రావు తెలిపారు. గురువారం ఖానాపురం మండల వెలమ బాధ్యులు మాట్లాడుతూ ఈనెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సు,మెగా హెల్త్ క్యాంపు గురించి ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని ధర్మారావుపేట, బుధరావుపేట, ఖానాపురం, రంగాపురం గ్రామంలోని వెలమ సంఘం అధ్యక్షులు బాధ్యులు బంధువులతో సమావేశం ఏర్పాటుచేశారు.

## తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి రిజర్వేషన్ల పోరాటానికి ఏకం కావాలి

బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, బిసి జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట అక్టోబర్ 23 (జనం సాక్షి) : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, డ్యాగల శ్రీనివాస్. ముదిరాజ్ హాజరై బిసి రిజర్వేషన్ల పోరాటం రాష్ట్రంలో రోజు రోజుకు ఉద్ధృతం అవుతున్న సందర్భంగా బిసిలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు బిసి రిజర్వేషన్ల పోరాటం ఉగ్రరూపం దాలుస్తుందన్నారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా బిసి లు కులాలకు అతీతంగా మేల్కొని 42 శాతం రిజర్వేషన్ల పోరాటంలో ఇప్పటికైనా బిసి లు రాజకీయ పార్టీలకు అతీతంగా జెండాలు పక్కన పెట్టి కులాలకు అతీతంగా అందరూ ఏకమై బిసి జెండాలు పట్టుకుని ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి. ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ కార్మిక సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీలంశెట్టి రాజేందర్ .లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన



మహదేవపూర్: అక్టోబర్ 23 (జనంసాక్షి) : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా పలిమెల ఎస్సై జె రమేష్ ఆధ్వర్యంలో పలిమెల పోలీస్ స్టేషన్లో పంకెన కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. కస్తూరిబా పాఠశాల విద్యార్థినిలకు పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్. ఐ .ఆర్ రిజిస్ట్రేషన్. డయల్ 100 డ్రగ్స్ నిర్మూలన. సైబర్ క్రైమ్.పోలీస్ స్టేషన్లో ఉన్న పలు రికార్డులు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.